విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# జర్నలిస్టులు హెల్మెట్ ధరించండి

## జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ బ్రోచర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టు మీద ఉంది అని జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నదే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ప్రచార పోస్టర్ను జిల్లా ఎస్పీ పి జగదీష్ జిల్లాలోని ట్రైని ఐపీఎస్ అధికారి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి ప్రారంభించారు

జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెల్మెట్ ధరించాలి రోడ్డు ప్రమాదాలు నివారించాలి అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఇది అన్ని వర్గాలకు స్ఫూర్తినిస్తుందని వర్కింగ్ జర్నలిస్టులందరినీ అభినందిస్తున్నానని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వాటిని తగ్గించాలని లక్ష్యంతో నో హెల్మెట్ నో పెట్రోల్ అనే కార్యక్రమాన్ని తీసుకున్నామని ప్రజల నుంచి స్పందన బాగున్నదని అది ఇంకా కొనసాగిస్తామని కొంత పని ఒత్తిడితో కొంత నిదానంగా జరుగుతున్నదని ఎస్పీ జగదీష్ అన్నారు

జిల్లాలో సరాసరి రోజుకి 40 నుంచి 50 మంది హెల్మెట్ లేకుండా ఉండడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అది లేకుండా చూడాలన్నదే తమ ప్రయత్నమని ఎస్పీ జగదీష్ అన్నారు జిల్లాలోని ప్రజలు యువత అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని అందరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అలా చేసినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చునని అది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని జిల్లా ఎస్పీ




జగదీష్ అన్నారు

వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అని ప్రజల్ని చైతన్యవంతులు చేస్తున్న కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా మద్దతు ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతో మేము కూడా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు అందరికీ వచ్చేవారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ ని వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ గా అభినందిస్తున్నామని ఈ కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్టుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాబోవు రోజుల్లో కొనసాగిస్తామని ఎక్కువ జిల్లాల్లో ఉచితంగా హెల్మెట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పంపిణీ చేస్తుందని వచ్చేవారం అనంతపురం జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అనంతపురం నగరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేస్తామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు

## విద్యార్థులకు అయోడిన్ వైద్య పరీక్షలు,, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి



అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

అయోడిన్ ఉన్న ఉప్పును వాడాలని నీరసంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వైద్యం అందించేలా చర్యలు తీసుకోమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి పేర్కొన్నారు.

ప్రిన్స్ ఆఫ్ పీస్ స్కూల్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అమాలి కాలనీ యందు, విద్యార్థులకు అయోడిన్ లోపంపై వైద్యులు సోమవారం పరీక్షలు నిర్వహించారు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి , ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ విష్ణుమూర్తి జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ జి ఆంజనేయులు, డాక్టర్ సారిక, విద్యార్థులను పర్యవేక్షించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ జాతీయ అయోడిన్ లోపాల నివారణ కార్యక్రమ సర్వేలో దేశంలో రాష్ట్రం చివరి స్థానంలో ఉందని అందుకే ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు అనంతపురం జిల్లాలో 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సెలెక్ట్ చేసి 30 పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సర్వే చేస్తున్నామని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ అయోడిన్ లోపంతో ఉన్న పిల్లల్ని గుర్తించి వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉప్పు ద్వారానే కాకుండా సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు, పాలు ఎన్నో పెరుగు కోడి మాంసం ద్వారా కూడా అయోడిన్ ను శరీరం గ్రహిస్తుంది అన్నారు

లిలిజిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ అయోడిన్ తగ్గితే ఆరోగ్యానికి ముప్పు అని తెలియజేశారు,, దీనివల్ల అలసట బలహీనత అసహనం బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. థైరాయిడ్ గ్రంథి సరైన మోతాదులో హార్మోన్లను విడుదల చేయాలంటే అయోడిన్ తప్పనిసరి అన్నారు. అయోడిన్ ఉప్పు వల్ల అనేక లాభాలు ఉన్నాయని శారీరక మానసిక ఆరోగ్యం పెరుగుదల చురుకుదనానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఇవి దేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి, జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ జి ఆంజనేయులు, హమాలీ కాలనీ మెడకల్ ఆఫీసర్ డాక్టర్ సారిక, ఏఎన్ఎం ఆశ సూపర్వైజర్లు పాల్గొన్నారు కృషి చేయాలన్నారు. గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గురించి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు

## శ్రీ శ్రీ మాధవరాజుల స్వామి ఉత్సవాలలో రాతి దూరం లాగుడు పోటీలు

- పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు
- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాలతో విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన ఆత్మకూరు ఇంచార్జ్ బాలాజీ



ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సనప గ్రామంలో శ్రీ శ్రీ మాధవ రాజుల స్వామి పరుష సందర్భంగా సోమవారం రోజున రాత్రి దూరం లాగా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన సీనియర్ విభాగం విజేతలకు పరిటాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆత్మకూరు ఇంచార్జ్ బాలాజీ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. 1 వ బహుమతి జిపి చౌదరి బుల్స్ కొండబాలవారిపాలెం గుంటూరు జిల్లా 4430.03 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలువగా వీరికి 50000 రూపాయల నగదు బహుమతులు అందించారు.

2.వ బహుమతి గౌతమి రెడ్డి రేగడి కొత్తూరు అనంతపురం జిల్లా 4000 అడుగులు లాగి 40000 రూపాయలను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా 3 వ బహుమతి తోట తిరుపాల్ రెడ్డి మేడిమేకలపల్లి అనంతపురం జిల్లా 3928 అడుగులు లాగాగా 30000 రూపాయలను అందించడం జరిగింది. 4వ బహుమతి తోట వీరశేషరెడ్డి సోమలదొడ్డి అనంతపురం జిల్లా 3500 అడుగులు లాగాయి వీరికి 20000 రూపాయలను అందించారు.

5వ బహుమతి ఓబుళపతి ఆచారి అనంతపురం టౌన్ 3423.06 అడుగులు 10000 రూపాయలను పౌరాణిక నాటకానికి 30000 రూపాయలను రాతిదూలం లాగుడు పోటీలకు ఏర్పాటు చేసిన సౌకర్యాల కోసం 20000 రూపాయలను ఆత్మకూరు మండలం సనప రంగంపేట గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు రైతుల సమక్షంలో విజేతలకు అందించి వారిని సన్మానించడం జరిగింది

## పాఠశాలలో ప్రపంచ ఆలోచన దినోత్సవం



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నంబర్ 4 ఆవరణంలో స్కౌట్ వ్యవస్థాపకులు లార్డ్ రాబర్ట్ బాడెన్ పావెల్ మరియు వారి శ్రీమతి ఒలావ్ బాడెన్ పావెల్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాశప్ప మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు సేవాభావం, క్రమశిక్షణ, సహాయం చేసే మంచి లక్షణాలు అలవాటు చేయడంలో స్కౌట్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో స్కౌట్ కార్యక్రమాల అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చి స్కౌట్ మాస్టర్‌తో పాటు పాఠశాల సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా విశ్రాంత హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ స్కౌట్ యూనిట్‌కు రూ.7,000 ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా స్కౌట్ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే స్కౌట్ ఉద్యమం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, ఆపద సమయంలో సహాయ సహకారాలు చేసే గుణాలను పిల్లల్లో పెంపొందించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కౌట్ యూనిట్‌కు దాతగా సహాయం చేసిన విజయమ్మని పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శైలజ కుమారి, రవీంద్ర, స్కౌట్ మాస్టర్ వరలక్ష్మీ, పద్మావతి, రంగస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సింగనమల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

శింగనమల, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో వి-బి- జీ రామ్ జి రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు మాట్లాడుతూ!

మహాత్మ గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ను ఇకచిత భారత్ గ్యారంటీ ఆఫ్ రోజుగా ఒ అజివిక గ్రామీణ్ గా పేరు మార్పు చేయడంలో ఈ చట్టాన్ని నీరుగారిచే కొన్ని సవరణలతో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 16న పార్లమెంటు ఉభయ సభలలో ను బిల్లు ప్రవేశపెట్టి తగిన చర్చ అవకాశం ఇవ్వకుండా విపక్షాల అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకోకుండానే, ఆగమేగాల మీద 18,12,25వ తేదీ నాటికి చట్ట రూపంలో తీసుకొచ్చారు. గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రకటిక లక్షపు దారి దాంపుల్లో కూడా చేరుకోలేకపోయినప్పటికీ, ఎన్నో అవకతవకలు, లోటుపాట్లతో నిండా అవినీతిలో కోరుకుపోయినప్పటికీ ఆదివాసి ప్రాంతాల ప్రజానీకానికి ఏ మేరకు ఉపాసమనంగా పనిచేస్తున్న ఈ అవకాశాన్ని సైతం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మరింత నీరుగాతుంది. ఉపాధి హామీ పథకంలో చెల్లించాల్సిన వేతనాల్లో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10% భరించాల్సి ఉండేది, ప్రస్తుత చట్టం లో 60 శాతం ఖర్చు మాత్రమే కేంద్రం భరిస్తామంటూ రాష్ట్రలపై భారాన్ని మరింత భారాన్ని ఈ నూతన సవరణ చట్టం మోపుతున్నది. అంతేకాకుండా రాష్ట్రాలు తను నిర్ణయించుకున్న పనులను ఉపాధి హామీ ద్వారా చేసుకొనుటకు ఉండే అవకాశాన్ని కూడా కేంద్రం ఈ చట్టం ద్వారా గుంజుకుంటున్నది. ఈ విధంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయించాలనుకుంటున్నది. వ్యవసాయ పనుల్లో యంత్రాలు వినియోగం, కాంట్రాక్ట్ పని పద్ధతులు పెరుగుతున్న




కార్పొరేట్ వ్యవసాయ నేపథ్యంలో వ్యవసాయ సీజన్లో రెండు నెలలు క్రాప్ హాలిడే ప్రకటించి ఉపాధి పనులు నిలిపివేయాలని ఈ నూతన ఉపాధి హామీ చట్టంలో ఉన్నది, దేశవ్యాప్తంగా ఉపాధి కూలీలకు రావాల్సిన వేల కోట్ల రూపాయలు బాకీ ఇంతవరకు చెల్లించలేదు. కావున ఈ కింది డిమాండ్లు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

డిమాండ్లు :- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

గత ఉపాధి హామీ చట్టం మెరుగుపరిచే అమలు జరపాలి.

విబిజి రామ్ జి . పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలి.

ఉపాధి పొందడాన్ని తక్కువగా గుర్తించాలి.

ఉపాధి పని దినాలు నూరు నుంచి 200 రోజులు పెంచి 700 రూపాయలు రోజు వేతనం ఇవ్వాలి.

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.

పాల్గొన్నవారు:- లక్ష్మీ రంగయ్య, శంకర్, నాగ ముని , శ్రీరాములు, శ్రీనివాసులు, మబ్బుల శీన. రమేష్. ఓబులేష్. లక్ష్మీనారాయణ. గంపన్న తదితరులు.

## కడదరగుంట లో వైభవంగా శ్రీ శ్రీ పెద్దమ్మ దేవర





- భక్తిశ్రద్ధల తో అమ్మవారి దేవరలో పాల్గొన్న గ్రామస్తులు
- పురవీధుల గుండా తోపుదుర్తి శ్రీ వెంకటరమణ స్వామి ఊరేగింపు
- శ్రీ పెద్దమ్మ దేవర ను పురస్కరించుకుని గొప్ప పౌరాణిక నాటక ప్రదర్శన

కూడేరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో వడ్డెరలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే శ్రీ పెద్దమ్మ దేవర ను ఈ సంవత్సరం 23-2-2026 తేదీ సోమవారం రోజున శ్రీ పెద్దమ్మ అమ్మవారి దేవరను భక్తిశ్రద్ధలతో వడ్డెరలు, గ్రామస్తులు శ్రీ పెద్దమ్మ అమ్మవారికి హోమాలు,అభిషేకాలును ఆచరించిన పిదప వివిధ పూజ పుష్పాలతో అలంకరించి అమ్మవారి దేవరను అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి దేవరను పురస్కరించుకొని అదే రోజున రాత్రి 8 గంటలకు తోపుదుర్తి శ్రీ వెంకటరమణ స్వామిని తప్పెట్ల, ఉరుములు, మంగళ వాయిద్యాలు,నడుమ పురవీధుల గుండా పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయ సన్నిధికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని తీర్థ అన్న ప్రసాద కార్యక్రమాలను స్వీకరించారు. శ్రీ పెద్దమ్మ దేవర సందర్భంగా పెద్ద ఎత్తున పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ఈ పౌరాణిక నాటకంలో అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ కాలేజీ లెక్చరర్ నారాయణస్వామి అలనాటి కార్యవర్ధ సీనులో పౌరాణిక నాటికను ప్రదర్శిస్తూ దైవభక్తి గీతాలతో కూడిన కళా నృత్యాల ప్రదర్శన ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా అమ్మవారి దేవరను దర్శ వీక్షణ నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి అమ్మవారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ సహకరించండి



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
యాడికిలో నేటి నుండి జరగబోయే శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని యాడికి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో వ్యక్తిగతంగా లేదా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, అలాగే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా మరియు గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల అగాపే వృద్ధాశ్రమంలో చవ్వా ఆదినారాయణ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చవ్వా అశ్వర్ధమ్మ
కుమారుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ఆశ్రమాన్ని ప్రేమించి, అక్కడ నివసిస్తున్న వృద్ధులు, నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చవ్వా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యుడు లక్ష్మణ్ తో పాటు వారి అనుచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయుల తరఫున చవ్వా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారి సేవాభావాన్ని ఆశ్రమంలోని వారంతా అభినందించారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ )
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో చవ్వా ఆదినారాయణ రెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చవ్వా ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మాట్లాడుతూ, వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసిన చవ్వా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు కూడా చవ్వా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

## రాయలచెరువు రైల్వే గేట్ నాలుగు రోజులపాటు మూసివేత




యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ )
యాడికి మండలంలోని రాయలచెరువు రైల్వే క్రాసింగ్ గేట్ నంబర్ 171 వద్ద అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మత్తుల పనులు నేటి నుండి 27 ఫిబ్రవరి 2026 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల పాటు గేట్‌ను రోడ్డు ట్రాఫిక్‌కు మూసివేయనున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయం తెలిపింది. ఆ కాలంలో వాహనదారులు రాయలచెరువు, వేమలపాడు, పెద్దపేట బైపాస్ రోడ్ ద్వారా మళ్లింపు మార్గాన్ని ఉపయోగించాలని సూచించారు. పనులు త్వరగా పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు

## స్వామి వారి కళ్యాణం, రథోత్సవములో సమయ మార్పు



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
యాడికిలో నేటి నుండి జరగనున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది చంద్రగ్రహణం కారణంగా స్వామి వారి కళ్యాణ కార్యక్రమ సమయాల్లో మార్పులు చేశారు. గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ నిర్ణయం మేరకు స్వామి వారి కళ్యాణం మార్చి మూడవ తేదీ తెల్లవారుజామున ఉదయం 3 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6 గంటలకు రథం లాగడం ప్రారంభించి మధ్యాహ్నం 1 గంటలోపు రథం గూటిలోకి చేరేలా కార్యక్రమాన్ని పూర్తిచేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది

## షటిల్ కోర్టు స్థలాన్ని శుభ్రం చేసిన జె.సి. అభిమానులు



యాడికి, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ )
తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎంతో కాలంగా వివాదాస్పదంగా మారిన ఎన్జీవోలకు కేటాయించిన షటిల్ కోర్టు స్థలాన్ని జె.సి. అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభ్రం చేశారు. ఈ స్థలంలో పేరుకుపోయిన ముల్లకంపలు, చెత్తాచెదారం, పాత కట్టడాలు, పడిపోయిన మట్టి కుప్పలను జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో దాదాపు రెండు రోజుల పాటు 17 గంటలపాటు శ్రమించి తొలగించారు. మొత్తం 140 ట్రిప్పుల వ్యర్థాలను తొలగించి క్రీడాకారులకు అనువుగా స్థలాన్ని సిద్ధం చేశారు.
షటిల్ క్రీడాకారులు నాగార్జున, జన, ప్రసాద్, మధు, మణి, కుమార్ మాట్లాడుతూ, షటిల్ ఆడుకునేందుకు అనువుగా స్థలాన్ని తయారు చేయించినందుకు గౌరవ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, గుండా నారాయణ స్వామి, జనసేన ఉపాధ్యక్షుడు జాకీర్, రామచంద్ర, సుభాన్, మాయకుంట్ల నారాయణస్వామి, అన్నం శీనా, నంద్యాల రామాంజనేయులు, రాజు, మేకల రామాంజి, బోయ పాండు, ప్రసాద్, రవి, చాంద్ బాషా, పల్లా శివ, చందు, శివ కోటి, కుమార్ యువరాజ్, వెంకటాద్రి, నాగార్జున, కుమారస్వామి, జన తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కోలాటం ఆడిన ఎంపీ



శింగనమల, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
శింగనమల మండలం పెరవలి గ్రామంలో సోమవారం శ్రీ వాల్మీకి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. మండపంలో తొలుత అర్చకులు గణపతి పూజ, రక్షాంధనం, పంచగవ్యం, మండప పూజ, యంత్రాభిషేకం, జలాధివాసం, యంత్ర విగ్రహస్థాపన, కార్యక్రమాలు నిర్వహించారు.
తర్వాత వేద మంత్రాల నడుమ విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అథితిగా హాజరై పూజలు చేశారు. తర్వాత వారు మాట్లాడుతూ.. శ్రీరాముని చరితను ప్రపంచానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి అన్ని యుగాల్లో పూజ్యనీయుడని అన్నారు. చెడు నుంచి మంచికి మారి మహర్షి అయ్యారని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

## ఆదోని జిల్లా సాధనకు మద్దతుగా జేఏసీ దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కూటమి



ఆదోని, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
ఆదోని జిల్లా సాధన కోసం కొనసాగుతున్న జేఏసీ దీక్ష 100 రోజులు పూర్తయిన సందర్భంగా, సాయి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదోని జిల్లా కోసం ఆలూరు, ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ప్రజలు నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా స్పందన లేదని విమర్శించారు.
ఆదోనిలో ఈవీఎంలతో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని, జిల్లా సాధనపై అసెంబ్లీలో గట్టిగా నిలబడే ధైర్యం లేదని అన్నారు. ఆదోని జిల్లా సాధించాలంటే ఈ ప్రాంతానికి చెందిన కూటమి ఎమ్మెల్యేలంతా రాజీనామా చేసి ప్రజల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు.
ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు ప్రజా ఉద్యమాలను పట్టించుకోకుండా వివక్ష చూపుతున్నారని, ఐదు నియోజకవర్గాల ప్రజల భావాలను గౌరవించి వెంటనే ఆదోని జిల్లాను ప్రకటించాలని కోరారు. జిల్లా ఏర్పడితే ఆలూరులో ప్రాజెక్టులు, ఆదోనిలో మెడికల్ కాలేజీ, పత్తికొండ--ఎమ్మిగనూరు--మంత్రాలయం ప్రాంతాల్లో ఉద్యోగావకాశాలు పెరిగి మొత్తం పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.
జిల్లా అంశంపై కేంద్రం, రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్కరు కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమని, భారతీయ జనతా పార్టీ నాయకుల కుట్రలు ప్రజలకు అర్థమయ్యాయని విమర్శించారు. జేఏసీ ఏ పిలుపునిచ్చినా పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని, భవిష్యత్తులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడితే ఆదోని జిల్లా సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బి.దేవా, యువ నాయకులు నల్లారెడ్డి, మల్లెల తాయన్న, ఉప్పరి నారాయణ, గాజుల నాగరాజు, పరిగెల నారాయణ తదితరులు పాల్గొన్నారు.
ఆదోని జిల్లా కోసం ప్రజల పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వాలు స్పందించే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

## ఆదోని జిల్లాగా ప్రకటించకపోతే కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక



ఆదోని, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధన జేఏసీ (ఆదోని జిల్లా సాధన పోరాట కమిటీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు నేడు 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఏఐవైఎఫ్ కార్యాలయం నుంచి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.
పశ్చిమ ప్రాంతంలోని ఐదు నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధి కోసం ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే పరిపాలనా సౌలభ్యం అవసంమని, అందుకు ఆదోని జిల్లాగా ప్రకటించడం తప్పనిసరి అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.
కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కుంభాలపై నినాదాలు రాసి ప్రతీకాత్మకంగా ఆందోళన చేపట్టారు. డప్పులు, డోలు వాయిద్యాలు, గురవయ్యల ఆటలు-పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహం నింపారు.
100 సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 100వ రోజు రిలే నిరాహార దీక్షలో వందమంది పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో కే. రమేష్ కుమార్, ఏ. విజయకుమార్, జి. అంజిత్ గౌడ్, ఈ. రామకృష్ణ, ఏ. శంకర్, సి. నరసింహ, ఎన్. ఈరన్న, కె.ఎం. శ్రీరాములు, బి. రవి, కే. ఈరన్న తదితరులు ఉన్నారు.
కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి టి. వీరేష్ నాయకత్వం వహించారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.
జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన పాలక, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేసి జిల్లా ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించాలని, ప్రజా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రఘు రామయ్య, అశోక్ అనంత రెడ్డి, కృష్ణమూర్తి, వీరేష్, కమతం వెంకటేష్, పగడాల కోదండ, గోపాల ఆచారి, రామకృష్ణ, దస్తగిరి, సుజ్ఞానమ్మ, రామలింగ, దండి ఎల్లయ్య, విద్యార్థి సంఘం నాయకులు పగడాల రమేష్, ఉదయ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేబీఎన్ న్యూస్ "అనంతప్రభ" దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




కూడేరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నందు బుధవారం రోజున " జేబీఎన్ న్యూస్ " అనంత ప్రభ "దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండరును స్కూల్ కరెస్పాండెంట్ సూరిబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. నిజాలను నిర్భయంగా వ్రాస్తూ అనంత ప్రభ దినపత్రిక ద్వారా ప్రజలకు, సమాజానికి మంచి సందేశాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ సూరిబాబు, వారి సిబ్బంది,అనంత ప్రభ దినపత్రిక ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ గుజ్జుల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష




కూడేరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినిలు సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి విద్యార్థినిలు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం నందు మొదటి రోజున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్ష సజావుగా సాగింది. ఈ పరీక్షకు ఆత్మకూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 41 మంది విద్యార్థునీలు ఉండగా 41 మంది పరీక్షకు హాజరైనట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ లీమరోస్ తెలియజేశారు

## సజావుగా సాగిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష




కూడేరు, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినిలు సోమవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి విద్యార్థినిలు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం నందు మొదటి రోజున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్ష సజావుగా సాగింది. ఈ పరీక్షకు కూడేరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 34 మంది విద్యార్థునీలు ఉండగా 33 మంది పరీక్షకు హాజరై పరీక్షలు రాసినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ ఉమాదేవి తెలియజేశారు

## అనంత'కు కృతజ్ఞతలు తెలిపిన రాయదుర్గం నాయకులు



అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)
వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు గా నూతనంగా నియమితులైన రాయదుర్గం నియోజకవర్గంకు చెందిన రాజ్ కుమార్, సోమలాపురం సుదర్శన్ రెడ్డి లు, జిల్లా పంచాయతీరాజ్ సెక్రెటరీ గా నియమితులైన పరమేష్, బీసీ సెల్ సెక్రెటరీ గా నియమితులైన లక్ష్మీనారాయణ లు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేసారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గురించి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు



AP 4PG 24 - 2- 2026 TUESDAY qxp_Layout 1 24-02-2026 06:38 AM Page 3



## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న 'అనంత'



అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

రంజాన్ మాసంను పురస్కరించుకుని 2వ రోడ్ వద్దనున్న బాబుద్ధిన్ మసీదు నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి లు హాజరయ్యారు. సందర్భంగా మసీదు నందు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మసీదు కమిటీ మెంబర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకుడు యం. పులి రాజు



ఆదోని, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

ఆదోని పట్టణానికి నూతనంగా నియమితులైన మున్సిపల్ కమిషనర్‌ను జనసేన పార్టీ నాయకుడు యం. పులి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ఇంచార్జ్ మల్లప్పన్న ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో కమిషనర్‌కు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా యం. పులి రాజు మాట్లాడుతూ కమిషనర్ నాయకత్వంలో ఆదోని పట్టణ అభివృద్ధి వేగవంతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యాలు, పారిశుద్ధ్యం, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా వంటి ముఖ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

జనసేన పార్టీ తరఫున పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. పరిపాలనా వ్యవహారాల్లో ప్రత్యక్ష జోక్యం లేకుండా, ప్రజా ప్రయోజనాల కోసం సహకార దృక్పథంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పి.ఎస్. జయరాం, మంచాలి రాజు, వాలేకర్ విజయ్, ఉరుకుందు, అంజి, వలి భాష మరియు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన తలారి రంగయ్య



అనంతపురం, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ తలారి రంగయ్య గారు సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రశాంతంగా ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, ఒత్తిడికి లోనుకాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ప్రతి సబ్జెక్ట్‌లో ప్రతిభ కనబరచి తమ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.


## వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు 50% నిధులు కూటమిప్రభుత్వము కేటాయించి, రైతాంగాన్ని ఆదుకోవాలి

శింగనమల, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

ఏపిరైతుసంఘమురాష్టసమితిపిలుపుమేరకుశింగనమలమండలతహశీల్దార్ కార్యాలయము దగ్గర నిరసన తదనంతరము డిప్యూ టీతహశీల్దార్ సూర్యప్రతాప్, ఏఓ అన్వేష్ కీ వినతిపత్రముఅందించి
రైతుసంఘముజిల్లాఅద్యక్షులు

డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

ఏపిరాష్ట్ర ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్ గారు ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతులను, కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. మొత్తం రూ॥3.33 లక్షల కోట్ల బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31% మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఒకసారిఈ క్రింది



ప్రస్తుత బడ్జెట్లోని లోపాలు:

నిధుల కోత: 'అన్నదాత సుఖీభవ' పథకానికి గతంలో రూ॥ 9,400 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ॥ 6,660 కోట్లకు తగ్గించారు.

కౌలు రైతుల విస్మరణ: రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం గమనార్హం.

నామమాత్రపు కేటాయింపులు: వడ్డీ రాయితీకి రూ॥2,000 కోట్లు అవసరమైతే కేవలం రూ॥ 250 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ॥3,000 కోట్లు అవసరమైతే కేవలం రూ॥ 500 కోట్లు మాత్రమే కేటాయించారు.

రక్షణ కవచం లేమి: ఉచిత పంటల బీమాను ఎత్తివేయడం, ప్రకృతి విపత్తుల సహాయ నిధికి నిధులు సున్నాగా ఉండటంవల్ల రైతులు అభద్రతకు గురవుతున్నారు.

అనుబంధ రంగాల నిర్లక్ష్యం: పశుసంవర్ధక, మత్స్య, ఆక్వా, సెరికల్చర్ వంటి ఉపాధినిచ్చే రంగాలకు ఆశించిన ప్రాధాన్యత లభించలేదు.

ప్రధానడిమాండ్లు:

రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు కనీసం 10% నిధులను కేటాయించాలి.

గత మరియు ప్రస్తుత సంవత్సర బకాయిల కింద సుమారు రూ॥ 27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలి.

చేయాలి. భూమి లేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు రూ॥3,500 కోట్ల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి.

ధరల స్థిరీకరణకు రూ॥3,000 కోట్లు, వడ్డీ రాయితీకి రూ॥2,000 కోట్లు మరియు ఉచిత పంట బీమాకు రూ॥ 2,000 కోట్లు కేటాయించాలి.

మైనర్ ఇరిగేషన్ పనులకు కనీసం రూ॥ 5,000 కోట్లు కేటాయించాలి. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రా-జెక్టులను పూర్తి చేయాలి. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలి.

ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి వారిని ఆదుకోవాలి.

కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధులు పెంచేలా ఒత్తిడి తేవాలి.

రాష్ట్రానికి వెన్నెముకైన రైతాంగం ఆర్థికంగా కుంగిపోకుండావ్యవసాయముచతికలపడకుండా ఉండాలంటే ప్రభుత్వం ఈ అంశాలను పునఃపరిశీలించి, బడ్జెట్లో యాభ-ైశాతమునిధులు కేటాయించాలని అంద్రప్రదేశ్ రైతు సంఘము తరపునడిమాండ్.

ఈ కార్యక్రమములో రైతుసంఘము నీయోజకవర్గ అద్యక్షులు మధుయాదవ్, సీపీఐమండల సహాయకార్యదర్శి చికెన్ బాషా,రైతు సంఘము మండలఅద్యక్షులు బయన్న,వ్యవసాయ కార్మిక సంఘము మండల అద్యక్ష కార్యదర్శులు ఓబులపతి, మునిస్వామి, రూప్లానాయక్ ,జయరాంనాయక్, వేంకటేశ్వ-రరెడ్డి, అదెన్న, ప్రభాకర, రామాంజినేయులు, రామక్రిష్ణ, గోవిందు,కోనప్ప,చెన్నప్ప, తాతయ్య,మసూద్ వలి, గమ్మాబాయి ,లక్ష్మిదేవి, దేవమ్మ, మునెప్ప, పెద్దన్న,రమణయ్య, నల్లప్ప, నాగయ్య తదితరులుపాల్గోనడమైనది

## కేంద్ర మంత్రి కుమారస్వామికి మంత్రాలయంలో వీడ్కోలు



ఆదోని, ఫిబ్రవరి 23 (అనంత ప్రభ)

కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల శాఖా మంత్రి హెచ్.డి. కుమారస్వామికు సోమవారం మంత్రాలయంలో నాయకులు, మఠం పెద్దలు, అధికారులు ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువై ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలోని మూలబృందావనాన్ని ఆయన భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గురు వైభవోత్సవాల సందర్భంగా మంత్రాలయానికి విచ్చేసిన ఆయన ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆదివారం రాత్రి మంత్రాలయంలో బస చేసి, సోమవారం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి సుభుధేంద్ర తీర్థ స్వామి శేష వస్త్రం కప్పి, ఫలమంత్రాక్షతలు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం హెలిప్యాడ్‌కు చేరుకున్న కేంద్ర మంత్రిని అధికారులు, ప్రజాప్రతినిధులు, మఠం పెద్దలు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, తాసిల్దార్ రమాదేవి, మఠం పెద్దలు, స్థానిక నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు









## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..

లివర్ ఫెయిల్ అయితే, మన బాడీలో చాలా పనులు జరగవు. ఫ్యాటీ లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్శీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి.
ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి.
శ్వాస తీసుకుంటూ వదలండి.


నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com